సాక్షి తిరుపతి

శనివారం । 20 । మే । 2023



మరోసారి మంటలు!

చంద్రగిరి మండలం, కొత్తశానంబట్లలో శుక్రవారం మళ్లీ అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. - 10లో



విద్యుత్ వైర్ల చోరీ

కేవీబీపురం మండలంలోని కళత్తూరు, కళత్తూరు-2 గ్రామాల్లో దొంగలు విద్యుత్ వైర్లు చోరీ చేశారు. - 10లో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	41	28
చిత్తూరు	39	27
తిరుమల	36	23
గూడూరు	42	29
నగరి	42	28

న్యూస్‌రీల్

జీవవైవిధ్యం కాపాడుకోవాలి



నీలకంఠయ్యను సత్కరిస్తున్న డీఈఓ శేఖర్

తిరుపతి ఎడ్యుకేషన్ : జీవవైవిధ్యం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీఈఓ డాక్టర్ వీ.శేఖర్ తెలిపారు. ఈ నెల 22న రాష్ట్ర జీవ వైవిధ్యమండలి, అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్మకండ్రిగ జెడ్పీ హైస్కూల్ జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నీలకంఠయ్యకు జీవవైవిధ పరిరక్షణ అవార్డును ప్రకటించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరుపతిలోని ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్లో నీలకంఠయ్యను డీఈఓ సత్కరించి మాట్లాడారు. జీవవైవిధ్య సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అధికారులు సురేష్, రామచంద్రారెడ్డి, డీసీఈబీ చైర్మన్ వంశీరాజు, ఉపాధ్యాయులు హరిశంకర్, నెమిలేటి కిట్టన్న, యువశ్రీ మురళి, ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్ హెచ్‌ఎం రాజు, వెంకటేష్, గోవిందయ్య పాల్గొన్నారు.

పేదల ఇళ్లను సమాధులతో పోల్చడం సిగ్గుచేటు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి కల్చరల్: నాడు సేద్యం దండగ అని హేళన చేసిన చంద్రబాబు నేడు పేదలకు జగనన్న ఇచ్చే ఇంటి స్థలాలను శ్మశానంగా, ఇళ్లను సమాధులుగా పోల్చి చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అధికార వ్యామోహంతో బాబు, లోకేష్ విషపూరిత కుట్రలకు తెరదీస్తున్నారని విమర్శించారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ పనితీరును చూసి ఓర్వలేక ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 2004లో రైతుల ఆగ్రహానికి లోనైన చంద్రబాబు 2023లో పేదల ప్రకోపానికి గురికాకతప్పదని హెచ్చరించారు.

విదేశీ విద్యాదీవెనకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి అర్బన్ : జగనన్న విదేశీ విద్యాదీవెన పథకానికి ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి చెన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 10వ తేదీలోగా జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షలలోపు ఉండడంతో పాటు విద్యార్థుల వయస్సు 35 సంవత్సరాలలోపు ఉండాలని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎంపికైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు వంద శాతం ట్యూషన్ ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని వెల్లడించారు. ఇతర కులాల విద్యార్థులకు వంద శాతం ట్యూషన్ ఫీజు లేదా కోటి రూపాయలు ఏది తక్కువైతే అది చెల్లిస్తారని తెలిపారు.

వైద్య పరీక్షలపై అవగాహన పెంచండి



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న కలెక్టర్

పాకాల: ఉచిత వైద్య పరీక్షలపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కె.వడ్డేపల్లిలో చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్, తుడా చైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా జరగని మంచి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒక్క రూపాయి కూడా ఖర్చులేకుండా 43 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు గ్రామాల్లో పర్యటించి వైద్య పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.

ప్రతిభావంతులకు బహుమతులు

తిరుపతి అర్బన్: పది, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈనెల 25వ తేదీన నియోజకవర్గ స్థాయిలో నగదు బహుమతులు అందించనున్నట్టు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తారన్నారు. అలాగే 27న జిల్లా స్థాయిలో ప్రథమ స్థానానికి రూ.50 వేలు, ద్వితీయ స్థానం రూ.30 వేలు, తృతీయ స్థానం రూ.15 వేలు అందజేస్తామన్నారు. ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన వారికి రూ.15 వేలు, జిల్లా స్థాయిలో రూ.50 వేలు అందజేయనున్నట్టు ఆయన వెల్లడించారు.

'సూర్యుడి కిరణాలు పడకముందే అవ్వాతాతల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందిస్తున్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా 'మేమున్నామని' భరోసా ఇస్తున్నారు. నిజంగా మీరు జగనన్న సైనికులు. సంక్షేమ వారథులు. మీ సేవలకు వెలకట్టలేము. మీ రుణం తీర్చుకోలేనిది. నిజంగా హ్యాట్సాఫ్' అంటూ మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వలంటీర్ల సేవలను కొనియాడారు. ఉమ్మడి జిల్లాలో శుక్రవారం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





చిత్తూరులో వలంటీర్లను సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి



పాల్గొన్న వలంటీర్లు, అధికారులు, ఉద్యోగులు

సేవకు వందనం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఘనంగా వలంటీర్లకు వందనం

- 19,409 మందికి ప్రోత్సాహక అవార్డులు
- వలంటీర్ల సేవలు అమోఘం
- వారి రుణం తీర్చుకోలేనిది
- కొనియాడిన మంత్రులు, అధికారులు

వలంటీర్లు.. సంక్షేమ సేవకులు

వలంటీర్లు సంక్షేమ సేవకులని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసులశాఖ మంత్రి ఆర్కే రోజా కొనియాడారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థ ప్రారంభించారని, ఇచ్చిన మాటకు కట్టుబడి వరుసగా మూడో ఏడాది వలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని కొనియాడారు. వలంటీర్లు అంటే జగనన్న సైనికులన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తూ సంక్షేమ సేవకులుగా గుర్తింపు పొందుతున్నారని తెలిపారు.

చిత్తూరు కార్పొరేషన్/ తిరుపతి అర్బన్: ప్రజల ఇంటి వద్దకే పాలన అందించాలనే దృఢ సంకల్పంతో వలంటీర్ల వ్యవస్థను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని అటవీ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జిల్లా స్థాయి వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించగా.. దీనికి ముఖ్యఅతిథులుగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. తొలుత మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌ను సందర్శించి లైవ్‌టెలికాస్ట్ ద్వారా సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. జిల్లాలో సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రలుగా ఎంపికైన 8,408 మంది వలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవరాల్లో ఈ కార్యక్రమం ఈ నెలలోపు నిర్వహించి స్థానికంగా అవార్డులను అందజేస్తారన్నారు. ప్రభుత్వం అందించే పలు పథకాలకు అర్హులను ఎంపిక చేస్తూ ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రతి నివాసానికి వెళ్లి పథకాల పరంగా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ షన్మోహన్ మాట్లాడారు. తర్వాత కారుణ్య నియామకాల కింద మొత్తం 100 మందికి ఉద్యోగ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మేయర్ అముద, డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం చైర్మన్ వెంకట్‌రెడ్డి, డీఆర్వో రాజశేఖర్, ఆర్డీఓ రేణుక, కమిషనర్ అరుణ, మెప్మా పీడీ రాధమ్మ, డీఎల్‌డీఓ రవికుమార్, ఆర్టీసీ డీసీటీఎం జితేంద్రనాథరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో 11,001 మందికి సత్కారం

జిల్లాలో సేవా మిత్రకు 10,751, సేవారత్నకు 215, సేవా వజ్రకు 35 మొత్తం 11,001 మంది వలంటీర్లు ఎంపికయ్యారని, అందులో నేడు జిల్లా స్థాయిలో కొంత మందికి మాత్రమే పురస్కారాలు అందజేస్తున్నారని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, మునిసిపల్ కమిషనర్ హరిత, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సునీత, డీఎల్‌డీవోలు సుశీలాదేవి, వాణి, ఆదిశేషారెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌కే బాబు, కార్పొరేటర్లు నరసింహాచారి, మునిరామిరెడ్డి, దూదికుమారి, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, హనుమంత్‌నాయక్, కో–ఆప్షన్ సభ్యురాలు శ్రీదేవి పాల్గొన్నారు.



తిరుపతిలో వలంటీర్లను సన్మానిస్తున్న మంత్రి రోజా, కలెక్టర్, తిరుపతి కమిషనర్



కార్యక్రమానికి హాజరైన వలంటీర్లు

అది ఎంతో తృప్తినిచ్చింది



వడమాలపేట మండలానికి చెందిన పలువురు సంచార జాతుల వారికి రేషన్ కార్డులు లేవు. పక్కా గృహాలు కూడా లేవు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత.. వలంటీర్లుగా మేము గుర్తించి వారికి రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు ఇప్పించాం. ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకున్నాం. ఇది ఎంతో సంతృప్తినిచ్చింది. – మనోజ్‌కుమార్, వలంటీర్, వడమాలపేట మండలం

సొంత బిడ్డలా భావిస్తున్నారు



సమస్యలు వస్తే వెంటనే వలంటీర్లకు కాల్ చేస్తున్నారు. సమస్య పరిష్కారమైతే వారు మమ్మల్ని సొంత బిడ్డలా చూస్తున్నారు. మేము వారి కుటుంబ సభ్యులం అయ్యాం. మరోవైపు వారి ఇంటికి వెళ్లి వృద్ధులకు ఫించన్లు ఇస్తుంటే వారి సంతోషానికి అవధులు లేవు. పేద ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించిన సీఎం జగనన్నకి కృతజ్ఞతలు. – రేవతి, వలంటీర్, తిరుపతి

గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ



మాట్లాడుతున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

తిరుపతి క్రైం: జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్టు ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీస్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోలు సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి పూర్తిస్థాయిలో నిర్మూలించాలన్నారు. ఎన్డీపీఎస్ యాక్ట్ కేసులకు సంబంధించిన వినియోగదారుడి నుంచి ఉత్పత్తిదారుడు వరకు క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ కేసులు కూడా నమోదు చేయాలని చెప్పారు. గంజాయి కేసుల్లో ప్రమేయం ఉన్న ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. పోలీసు వ్యవస్థపై సమాజంలో మంచి భావన కల్పించాలని, స్టేషన్ హౌస్ మానిటరింగ్ సిస్టం పూర్తిగా కనబడడం లేదని తెలిపారు.

మిస్సింగ్ కేసులపై దృష్టి

ప్రతి స్టేషన్లలో మిస్సింగ్ కేసులను ఛేదించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. మహిళా సంరక్షణ కార్యదర్శుల వద్ద ఆశించిన స్థాయిలో పనిచేయించుకోవాలని సూచించారు. నేషనల్ హైవేల్లో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేస్తే తగున్యాయం జరిగేలా చూస్తామన్నారు. 'జగనన్నకు చెబుదాం' స్పందన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. సమావేశంలో ఏఎస్పీలు విమల కుమారి, కులశేఖర్, మునిరామయ్య, సెబ్ డైరెక్టర్ రాజేంద్ర డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

చంద్రబాబు పేదలకు క్షమాపణ చెప్పాలి

వెంకటగిరి: అమరావతిలో 50 వేల మంది పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చే కార్యక్రమాన్ని అవమానకరంగా మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని పేదలకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానికంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి పేరుతో భూదందా నిర్వహించిన చంద్రబాబు పేదలకు ఇళ్లస్థలాల పంపిణీని అడ్డుకునేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయించి భంగపడ్డారని తెలిపారు. ఫ్రస్టేషన్‌తో సభ్యత మరిచి ఒక సెంటు దేనికీ పనికిరాదు.. సమాధులు కట్టేందుకు తప్ప అంటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక వెంకటగిరిలో అత్యవసర సేవల కోసం నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధునాతన అంబులెన్స్ అందుబాటులో ఉంచుతున్నట్టు వెల్లడించారు. అవసరమైన వారు సెల్ నం.8886767180కు ఫోన్ చేయాలని సూచించారు.



వెంకటగిరిలో అందుబాటులో ఉంచిన అంబులెన్స్‌తో నేతలు రామ్‌కుమార్‌రెడ్డి తదితరులు

మీడియా వక్రీకరణ తగదు

వైఎస్సార్‌సీపీలో ఎటువంటి వర్గపోరు లేకున్నా ఓ వర్గం మీడియా వక్రీకరిస్తూ నాయకుల మధ్య కోల్డ్‌వార్ అంటూ దుష్ప్రచారానికి తెరలేపడం సరికాదని రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో రూరల్ మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ఎవరో ఒకరు ఏదో ఒకరోజు వారి వ్యక్తిగత పనుల నిమిత్తం హాజరుకాలేకపోతే దానిని తప్పుపట్టడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, వైస్ చైర్మన్లు సీహెచ్ ఉమామహేశ్వరి, శేతురాశి బాలయ్య, విప్ పూజారిలక్ష్మి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జి ఢిల్లీబాబు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, జిల్లా సహాయకార్యదర్శి చిట్టేటి హరికృష్ణ పాల్గొన్నారు.

చంద్రగిరి ఐపీఎల్‌లో సిక్సర్ల మోత



తుమ్మలగుంట జట్టుకు బహుమతులు ప్రదానం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తున్న హర్షిత్‌రెడ్డి

- బౌండరీలు దాటుతున్న బంతులు
- మైదానంలో క్రీడాకారుల సందడి
- క్రీడాకారులతో మమేకమైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: నియోజకవర్గ పరిధిలోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ధ్యేయంగా చంద్రగిరి నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిర్వహించే వైఎస్‌ఆర్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్‌లో గ్రామీణ క్రీడాకారులు సిక్సర్ల మోత మోగిస్తున్నారు. బంతులను బౌండరీలు దాటిస్తూ బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నారు.

పరిచయం చేసుకుంటూ..కిట్లు పంపిణీ చేస్తూ..

తుమ్మలగుంట వేదికగా జరుగుతున్న వైఎస్సార్ గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్‌కు క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇరు జట్లు పోటీకి సిద్ధమవగానే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రతి క్రీడాకారున్ని పరిచయం చేసుకుని కిట్లు పంపిణీ చేస్తున్నారు.

కిక్కిరిసిన క్రీడామైదానం

చంద్రగిరి ఐపీఎల్ టోర్నీకి సందర్శకుల తాకిడి పెరిగింది. శుక్రవారం మొత్తం 13 గ్రౌండ్లలో 52 మ్యాచ్‌లను నిర్వహించగా 26 జట్లు విజయం సాధించాయి. ఒక రోజుకు ఒక్కో మైదానంలో నాలుగు మ్యాచ్‌లను నిర్వహించేలా నిర్దేశించడంతో క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో తుమ్మలగుంట క్రీడా మైదానం ఆటగాళ్లు, ప్రేక్షకులతో నిండిపోయింది. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ క్రీడా మైదానంలో జన సందడి తగ్గలేదు.

సిక్సర్ల మోత మోగించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

తుమ్మలగుంట జట్టు దుర్గసముద్రం జట్టుపై విజయకేతనం ఎగురవేసింది. తుమ్మలగుంట జట్టులో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు హర్షిత్‌రెడ్డి సిక్సర్ల మోత మోగించాడు. ఆరు సిక్స్‌లు, రెండు ఫోర్లతో 47 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్నాడు. రెడ్డివారిపల్లి జట్టుతో జరిగిన పోరులో రాయల్‌పురం జట్టు 217 పరుగులు సాధించింది. జట్టులో చంద్రశేఖర్ 18 సిక్స్‌లు, మూడు ఫోర్లతో 140 పరుగులతో అజేయంగా నిలిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



సెంచరీ సాధించిన చంద్రశేఖర్



క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తున్న క్రీడాకారుడు



సిక్సర్ల మోత మోగిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పేదలను అవమానించిన వారు నాయకులా?




గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

గూడూరు: పేదలను అవమానించిన వారెవ్వరూ చరిత్రలో నాయకులుగా చెలామణి కాలేదని, అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలను చేస్తున్న చంద్రబాబుకు అధోగతి తప్పదని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో జగనన్న కాలనీలకు ఇచ్చిన స్థలాలను శ్మశాన స్థలాలంటూ బాబు అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరశిస్తూ ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మార్కెట్ సెంటర్ నుంచి, టవర్ క్లాక్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ కూడు, గుడ్డ, ఇల్లు అనేవి ప్రాథమికంగా ఉండాల్సినవని, ఈ క్రమంలోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 30 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలను మంజూరు చేశారని తెలిపారు. లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాలను శ్మశానాలతో పోల్చడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, మీరారెడ్డి, మురళి, అల్తాఫ్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్లు దాటిన వాహనాలకు రెన్యూవల్ కట్

తిరుపతి అర్బన్: ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా రోడ్డు భద్రతా కమిటీ కన్వీనర్, జిల్లా రవాణా అధికారి సీతారామిరెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు దాటిన వాహనాలకు రెన్యూవల్ చేయరాదని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. ఆ ఉత్తర్వుల మేరకు గతంలో లాగా కాలం చెల్లిన వాహనాలు వేలం వేయడం కుదరదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్క్రాప్ పాలసీ ఇవ్వనున్న సంబంధిత ఏజెంట్‌కు మాత్రమే వాహనాలను అప్పజెప్పాలని తెలిపారు. అలాగే ఐ-రాడ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాఫిక్ డీఎస్పీ నరసప్ప మాట్లాడుతూ ట్రై జంక్షన్లు సి.మల్లవరం, గాజులమండ్యం వద్ద ప్రమాదాల నివారణకు చెన్నై హైవే అథారిటీ వారు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రజారవాణాధికారి చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఆధ్వర్యంలో అలిపిడి డిపోలో హెవీ డ్రైవింగ్ స్కూల్ ద్వారా ఇప్పటికే 500 మందికిపైగా శిక్షణ ఇచ్చినట్టు వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎస్‌ఈ మోహన్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ సుధాకర్‌రెడ్డి, స్వర్ణ టోల్ ప్లాజా హరి, రేణిగుంట – నాయుడుపేట మెగా ఇంజినీర్ విజయ్ రాథోడ్, ఐ- రాడ్ ప్రాజెక్టు మేనేజర్ రత్నప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీతారామిరెడ్డి

శానంబట్లలో మరోసారి మంటలు!

- అకస్మాత్తుగా కాలిపోయిన దుస్తులు
- గ్రామంలో పర్యటించిన ఎస్వీయూ కెమికల్, పర్యావరణశాఖ ప్రొఫెసర్లు
- ఇక నిరంతర నిఘా.. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు


గ్రామంలో పర్యటిస్తున్న ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు

చంద్రగిరి (తిరుపతి రూరల్): చంద్రగిరి మండలం, కొత్తశానంబట్లలో మిస్టరీ మంటలు ఆగ డం లేదు. శుక్ర వారం గ్రామానికి చెందిన వరలక్ష్మి ఇంటి ముందు బుట్ట గిన్నెలో ఉంచిన దుస్తుల నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చాయి. అందరూ చూస్తుండగానే బట్టలు కాలిపో యాయి. దీంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నెల రోజులుగా గ్రామంలో చెలరేగుతున్న మిస్టరీ మం టల మూలాలను కనిపెట్టేందుకు రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వా రం రోజులుగా గ్రామంలోనే పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. డివిజన్ స్థాయి రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇప్పటికే గ్రామాన్ని సంద ర్శించి సమస్యపై గ్రామస్తులతో మాట్లాడారు. కొత్తగా గ్రామంలోకి ఎవ్వరు ప్రవేశించినా వారిని తనిఖీ చేసి పంపిస్తున్నారు. అయినా మంటలు మాత్రం ఆగకపోవ డంతో గ్రామంలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో ప్రతి వీధిలో రెండు చొప్పున 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

అధికారుల పర్యటన

గ్రామంలో చెలరేగుతున్న మంటలపై శాస్త్రీయ అధ్యా యనం చేయాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆదేశిం చారు. దీంతో ఎస్వీ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశా లకు చెందిన కెమిస్ట్రీ, పర్యావరణ విభాగం ప్రొఫెసర్లు దామోదరం, శరత్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వ ర్‌రెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. మంటలు చెలరేగిన ఇళ్లల్లో బాధితులతో మాట్లాడారు. గ్రామం చుట్టూ వాతావరణ పరిస్థితులు, ఎక్కడైనా కెమికల్ రియాక్షన్ జరిగే అవకాశం ఉంటుందా...అనే అంశాలను పరిశీలించారు. కొన్ని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు తీసుకెళ్త న్నట్లు ప్రొఫెసర్లు దామోదారం, శరత్‌కుమార్ తెలిపారు. పాస్ఫరస్ కంటెంట్ ఎక్కడైనా కలుస్తుం దా..? అనే కోణంలో కూడా పరిశీలన చేస్తున్నామ న్నారు.


కొత్తశానంబట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కెమెరాలు


కాలిపోయిన బుట్టగిన్నెలోని దుస్తులు

విద్యుత్ వైర్ల చోరీ

కేవీబీపురం: మండలంలోని కళత్తూరు, కళత్తూరు-2 గ్రామాల్లో దొంగలు హల్‌చల్ చేశారు. గురువారం రాత్రి సుమారు మోటారు వైర్లు కత్తిరించుకెళ్లారు. బాధిత రైతుల కథనం.. కళత్తూరు, కళత్తూరు -2 గ్రామాలకు చెందిన గౌరి, కుమార్, బాలక్రిష్ణయ్య, శ్రీను, శేఖర్, గోవర్ధన్‌రెడ్డి తమ వ్యవసాయ పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటారు వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరిం చుకెళ్లారు. వీటి విలువ రూ.2 లక్షలుంటుందని రైతులు తెలిపారు.

వడదెబ్బకు ఒకరి మృతి

తొట్టంబేడు (రేణిగుంట): శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు గ్రామానికి చెందిన పి.నాగూరమ్మ శుక్ర వారం వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. గత వారం రోజుల నుంచి ఎం డ అధికంగా ఉండడంతో శుక్రవారం కళ్లు తిరిగి ఇంటిలో పడిపోయింది. వెంటనే కుటుంబసభ్యులు పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ఆమె కన్నుమూసింది.

పోలీస్ కస్టడీకి అల్లూరయ్య

రేణిగుంట: శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ నకిలీ ఇంటిపట్టాల కుంభకోణంలో అరెస్టయిన మున్సిపల్ ఉద్యోగి అల్లూర య్యను శుక్రవారం టూటౌన్ పోలీసులు మరోసారి విచా రణ నిమిత్తం తమ కస్టడీలోకి తీసుకున్నారు. అతని నుం చి దొంగపట్టాల వ్యవహారంలో మరిన్ని వివరాలు, పట్టాల కుంభకోణం వెనుక ఉన్న ప్రధాన సూత్రదారుల వివరాలను తెలుసుకునేందుకు విచారించాల్సిన అవస రాన్ని టూటౌన్ సీఐ మల్లికార్జున కోర్టుకు వివరించారు. దీంతో కోర్టు అనుమతితో రిమాండ్‌లో ఉన్న అల్లూర య్యను శుక్రవారం ఉదయం 10గంటలకు టూటౌన్ పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. విచారణ అనంతరం ఆయన్ను శనివారం ఉదయం 10గంటలకు కోర్టుకు అప్పగించనున్నారు.

బావిలో మహిళ మృతదేహం

కోట: బావిలో పడి మహిళ మృతి చెందిన సంఘటన కోట మండలం, విద్యానగర్‌లో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ పుల్లారావు తెలిపిన వివరాల మేరకు.. విద్యానగర్‌కు చెందిన సుధాకర్ తన భార్య తులస మ్మ(60) కనిపించడం లేదంటూ గత వారం రోజుల క్రితం కోట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. విద్యాన గర్ పోస్టాఫీసు వెనుకవీధిలో వీరు నివాసం ఉంటుం డగా అదే వీధిలో చివరన నేలబావిలో నుంచి దుర్వాసన వస్తుండడాన్ని గుర్తించిన కొందరు పోలీసులకు సమా చారం ఇచ్చారు. 40 అడుగుల లోతున్న బావిలో మహిళ మృతి చెంది ఉండడంతో తులసమ్మగా కుటుంబ సభ్యులు గుర్తించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నా చీకటి పడడంతో మృతదేహాన్ని వెలికి తీయడం సాధ్యపడలేదని ఎస్‌ఐ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం


మాట్లాడుతున్న అధికారులు

తిరుపతి అర్బన్: రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కలెక్టరే ట్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుతోపాటు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈనెల 31వ తేదీ లోపు పీఎం కిసాన్ పథకానికి సంబంధించి ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2023 సీజన్‌కుగాను ఆర్‌బీకేల ద్వారా సబ్సిడీ విత్తనాలను సరఫరా చేస్తు న్నట్టు తెలిపారు. రైతులు ఈనెల 31వ తేదీ లోపు తమ భూమిని ఆధార్‌తో లింక్ చేసుకొని పీఎం కిసాన్ ఈకేవైసీ ప్రక్రియ పూర్తిచేసుకోవాలని చెప్పారు. కౌలు రైతు కార్డు లపై రెవెన్యూశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. 12 రకాల ప్రకృతి వ్యవ సాయ ఉత్పత్తుల సేకరణపై టీటీడీతో ఒప్పందం కుదు ర్చుకున్నట్టు వెల్లడించారు. సమీక్షలో జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథరామిరెడ్డి, జిల్లా సిరికల్చర్ అధికారి గీతారాణి, మత్స్యశాఖ అధికారి శ్రీనివాసనాయక్, మైక్రో ఇరిగేషన్‌శాఖ అధికారి సతీష్, తిరుపతి ప్రాం తీయ వ్యవసాయ పరిశోధన మండలి సీనియర్ సైంటిస్ట్ సునీత, ప్రకృతి వ్యవసాయ అధికారి మునిరత్నం పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

పాకాల: గుర్తుతెలియని వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి మం డలంలో చోటు చేసుకుంది. శుక్రవారం స్థానిక పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గాదంకి సమీపంలో రైతు భాస్కర్ పొలంలో సుమారు 30 సంవత్సరాల వయస్సు గల యువ కుడు చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. గుర్తిం చిన స్థానికులు శుక్రవారం పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రాజశేఖర్ తన సిబ్బందితో సం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలిం చారు. మృతుడు కాఫీ కలర్ ప్యాంటు, స్కైబ్లూ వైట్ చెక్ షర్టు ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. మృత దేహాన్ని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


గోవిందశెట్టికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం: టీడీపీ మండల ప్రచార కార్యదర్శి, మాజీ వార్డు సభ్యుడు, వాణిజ్య గాండ్ల సంఘం నాయకులు గోవిందశెట్టి శుక్రవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో గోవిందశెట్టిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం మీడియాతో మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే గోవిందశెట్టి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు.



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.62,180
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,584
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.73,300
రిటైల్ వెండి గ్రాము	రూ.75.30

గంగ కాలువలో ఆటో మెకానిక్ గల్లంతు

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని అత్తల పాళెం గ్రామ సమీపంలో తెలుగు గంగ కాలువలో శుక్రవారం సాయంత్రం ఈతకు దిగిన నాయుడుపేట పట్టణానికి చెందిన ఆటో మెకానిక్ శెట్టి రాజా (31) గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం రాత్రి వరకు గాలించినా ప్రయోజనం లేకపోయింది. పోలీసుల కథనం.. నాయుడుపేట పట్టణానికి చెందిన శెట్టిరాజాతో పాటు గణేష్, మధు, సాయి నలుగురూ శుక్రవారం సాయంత్రం నాయుడుపేట నుంచి పుదూరు పంచాయతీ అత్తల పాళెం గ్రామ సమీపంలో ఉన్న తెలుగు గంగ కాలువ వద్దకు వెళ్లారు. గంగ కాలువలో నీరు ప్రవ హిస్తుండడంతో రాజా, మధు, సాయి ముగ్గురూ సరదగా ఈత కొట్టేందుకు దిగారు. అయితే రాజా కాలువలో ఉధృతంగా ప్రవహిస్తున్న కేనాల్ వద్దకు వెళ్లడంతో గల్లంతయ్యాడు. హెడ్‌కానిస్టేబుల్ రామ్మోహన్ రాజు పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అగ్నిమాపక శాఖ అధికారి జీవీ రమణయ్యకు సమాచారం అం దించారు. వెంటనే వారు తెలుగు గంగ కాలువ వద్దకు చెరుకుని శుక్రవారం రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకీ లభించకపోవ డంతో మిన్నకుండిపోయారు.